# విశాలాంధ్ర ప్రాంతీయం
## గుంటూరు, బాపట్ల, పల్నాడు

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయండి..

**విశాలాంధ్ర-గుంటూరు** : అగ్రిగోల్డ్ బాధితులకు త్వరి తగతిన వడ్డీతో సహా డబ్బు చెల్లించి న్యాయం చేయా లని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్య దర్శి జంగాల అజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహ శీల్దార్లకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ కార్యాలయంలో పెదరామయ్య ఆధ్వర్యంలో నగర అగ్రిగోల్డ్ బాధితులు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. తమకు త్వరితగతిన డబ్బులు ఇప్పించి, న్యాయం చేయాలని కోరారు. ఈ సంద ర్భంగా జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలు నేడు విస్మరించార న్నారు. మాట తప్పని, మడమ తిప్పని జగన్‌మోహన్ రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీల విష యంలో మాట తప్పారో లేదా మడమ తిప్పారో ఆలో చించాలన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు గుర్తించి ప్రతి ఒక్క బాధితునికి వడ్డీతో సహా డబ్బులు ఇప్పించి పూర్తి న్యాయం జరిపించాలన్నారు. రూ.20 వేల లోపు పెండింగ్ ఉన్న బాధితులకు ఒక్క మనిషికి ఒక్క బాండు కాకుండా ఎన్ని బాండ్లు ఉన్న డబ్బులు ఇప్పిం చాలని, రూ.20 వేల పైనున్న వారికి కూడా వెంటనే డబ్బులు చెల్లించాలని, మరణించిన బాధిత కుటుం బాలను రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియో ఇప్పించి ఆదుకో వాలన్నారు. చివరి బాధితుడికి చివరి పైసా వచ్చే వరకు అగ్రిగోల్డ్ బాధితులకు అండగా సీపీఐ ఉండి ఉద్యమాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్ మాట్లాడుతూ గత 7 సంవత్సరాల నుంచి ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నో శాంతి యుత పోరాటాలు చేసి, మరణించిన అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున 143 మందికి గత ప్రభుత్వంలో ఎక్స్‌గ్రేషియో ఇప్పించా రని, రూ.10 వేల లోపు, రూ.20 వేల లోపు వారికి కొంత మందికి డబ్బులు ఇప్పించడం, అందరి బాండ్లు పోలీస్ వారు నమోదు చేసుకోవడం, ఇవన్నీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసిన ఉద్యమాల ఫలిత మేనన్నారు. ఏలూరు కోర్టుకు వచ్చిన అగ్రిగోల్డ్ కేసు ప్రతి సారి వాయిదా పడుతూ ఉందని, ప్రభుత్వం తరుపు న్యాయవాది చొరవ తీసుకుని, కోర్టు వాయిదాలు వెంట వెంటనే జరిగేలా చూడాలన్నారు. బాధితులు కొనుక్కున్న పొలాలు, ఇండ్ల స్థలాలు, ఏకో శాండల్ ప్లాట్లు మొదలగు వాటిలో పెట్టుబడి పెట్టిన వారికి న్యాయం చేయాలని, కంపెనీ యాజమాన్యం అమ్ముతున్న బినామీ ఆస్తులను కనిపెట్టి, వాటిని స్వాధీనం చేసుకోవాలని, హాయ్‌లాండ్ మొదలగు కమర్షియల్ బిల్డింగ్స్‌పై వస్తున్న ఆదాయం కోర్టులో జమ చేపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసోసియేషన్ నగర గౌరవాధ్యక్షులు, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ చెక్కులు బౌన్స్ అయిన బాధితులకు, బాండ్లు, రశీదులు పోగొ ట్టుకున్న వారికి, బండ్ల స్థానంలో కంపెనీ ఇచ్చిన పే ఆర్డర్లు, సెటిల్‌మెంట్ వోచర్లు, సీఆర్ స్లిప్పులు తదితర సమస్యలను అర్జీలను పరిశీలించి, వారందరికీ డబ్బు చెల్లించాలని, గత సంవత్సరం జులై 29వ తేదీన ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంపిటేటివ్ అథారిటీ కమిటీని సత్వరమే సమావేశపరచి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితులు ప్రసాద్ బాబు, సంజీవ రావు, గుమ్మడి సత్యనారాయణ, రావులపల్లి ఇన్నయ్య, నాగరాజు, కాజా, సీపీఐ నగర నాయకులు నూతలపాటి చిన్న, మంగా శ్రీనివాస్, జంగాల చైతన్య, సీహెచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**మేడికొండూరు** : ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలను అమలుచేసి బాధితుల ఆత్మహత్యలు నివారించాలని సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర రావు డిమాండ్ చేశారు. సోమవారం మేడికొండూరు మండల తహశీల్దార్ కరుణ కుమార్‌కు అగ్రిగోల్డ్ బాధితులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా శివశంకర్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల హామీల్లో భాగంగా అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సూచించారు. నిరుపేదలైన రూ.20 వేల డిపాజిట్ దారుల సొమ్ము సత్వరం చెల్లించి నిరుపేదలను ఆదుకోవాలని కోరారు. అగ్రిగోల్డ్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆస్తులను ప్రభుత్వం కొనుగోలు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఈ నెల 16వ తేదీ ప్రకాశం జిల్లా కంభం మండలం రావిపాడు గ్రామానికి చెందిన అగ్రిగోల్డ్ బాధితురాలు నాగసుబ్బమ్మ లాంటి ఆత్మహత్యలు పునరావృతం కాకుండా బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ వ్యవసాయ సంఘం నాయకులు జాల మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

**తాడికొండ** : అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు కోరారు. అగ్రిగోల్డ్ యాజమాన్యం లక్షల మంది డిపాజిట్‌దారులను మోసం చేసిందన్నారు. అనేక పోరాటాలు నిర్వహించిన అనంతరం ప్రభుత్వం రూ.20 వేల లోపు ఉన్న డిపాజిట్ దారులకు నగదు చెల్లించిందన్నారు. మిగిలిన డిపాజిట్‌దారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఏఐటీయూసీ రాజధాని ప్రాంత కార్యదర్శి జీవీ రాజు, సీపీఐ నాయకులు జాల మరియదాసు, రామినేని శివశంకర్, ఖమ్మంపాడు దేవుని దయ, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు పాల్గొన్నారు.

**తుళ్లూరు** : అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని ఏఐటీయూసీ రాజధాని ప్రాంత కార్యదర్శి జీవీ రాజు సోమవారం కోరారు. అనేక పోరాటాలు నిర్వహించిన అనంతరం ప్రభుత్వం రూ.20 వేల లోపు ఉన్న డిపాజిట్‌దారులకు నగదు చెల్లించిందని, మిగిలినవారికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. అగ్రిగోల్డ్ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ అధికారి కిషోర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఖమ్మంపాడు దేవుని దయ, సుజాత, వెంకటపతి పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి

**విశాలాంధ్ర-ప్రత్తిపాడు** : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని బాధితులు మరణాల ఆపాలని ప్రభుత్వం వెంటనే స్పందించి డిపాజిట్ దారులకు డబ్బులు ఇవ్వాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మెమోరాండం ఇచ్చారు. తహశీల్దార్ సంజీవ కుమారి స్పందిస్తూ బాధితులకు తగు న్యాయం చేయటం కోసం కలెక్టర్ కార్యాలయానికి అర్జీ పంపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రామిశెట్టి అదేశ్వరరావు, అగ్రిగోల్డ్ కస్టమర్స్ పాల్గొన్నారు.

**గురజాల** : అగ్రిగోల్డ్ బాధితులకు త్వరితగతిన ప్రభుత్వం వడ్డీతో సహా అందరికి డబ్బులు చెల్లించి, ప్రతి భాదితుడికి న్యాయం చేయాలి అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ కోరారు. అన్ని మండల కేంద్రాలలో తహశీల్దార్‌కి వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా గురజాల పట్టణంలోని తహశీల్దార్ అగ్రిగోల్డ్ బాధితులు వినతిపత్రం ఇచ్చి, తమకు త్వరితగతిన డబ్బులు వచ్చే విధంగా చేసి న్యాయం జరిపించమని కోరారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఒక్క బాధితునికి వడ్డీతో సహా డబ్బులు ఇప్పించి పూర్తి న్యాయం జరిపించాలని కోరారు. అగ్రిగోల్డ్ బాధితులకు సీపీఐ అండగా ఉండి, ఉద్యమాలు కొనసాగిస్తామని, వెంటనే వారికి డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ ఏజెంట్లు జవ్వాజి గణపతి, బండి నాగరాజు, మస్తాన్ రావు, వందనపు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

**నూజెండ్ల** : అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి అప్పరాజు పవన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఎందుకు అమలు పరచడం లేదో రాష్ట్ర ప్రభుత్వం జవాబు చెప్పాలన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని కోరుతూ మండల కేంద్రమైన నూజెండ్ల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రామారావుకు వినతిపత్రాన్ని అగ్రిగోల్డ్ బాధితులను కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆర్.వందన్, జల్లి వెంకటేశ్వర్లు, కొండలు, అంజయ్య, శ్రీను, షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

**మాచర్ల** : అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కరించి, ఆత్మహత్యలు జరగకుండా ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, సీపీఐ టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ బాధితులకు పూర్తి న్యాయం చేసేందుకు రాష్ట్ర హైకోర్టు సెట్టింగ్ జడ్జితో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం రెవిన్యూ కార్యాలయంలోని సూపరింటెండెంట్ మస్తాన్ వలికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్రా రంగస్వామి, మాచర్ల పెద్ద మంగయ్య, కేతనబోయిన వెంకటేశ్వర్లు, అసోసియేషన్ సభ్యులు పాత వెంకట శివరావు, నరమాల చంద్రయ్య, మడకా బాలనాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**పొన్నూరు** : అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పొన్నూరు తహశీల్దార్ శ్రీకాంత్ కేదారినాథ్‌కు సోమవారం కస్టమర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ పొన్నూరు మండల గౌరవాధ్యక్షులు ఆరేటి రామారావు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహశీల్దార్ హామీ ఇచ్చారు. అందించిన వారిలో గోగినేని పరశురామయ్య ఏఐటీయూసీ నాయకులు గుంటూరు ఏడుకొండలు, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఉమామహేశ్వరరావు, షరీఫ్ తదితరులు ఉన్నారు.

**పెదకాకాని** : అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ బాధితులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో తహశీల్దార్ కార్యాలయాలలో వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా పెదకాకాని తహశీల్దార్ కార్యాలయంలో సొలస వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెదకాకాని మండల అగ్రిగోల్డ్ బాధితులు వినతిపత్రం ఇచ్చారు. ముఖ్యఅతిధులుగా విచ్చేసిన అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్, సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనా రాయణ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలు మరచిపోయారన్నారు. ఇప్పటికైనా బాధితుల గోడు గమనించి ప్రతి బాధితునికి వడ్డీతో సహా డబ్బులు ఇప్పించి పూర్తి న్యాయం జరిపించాలని డిమాండ్ చేశారు. రూ.20 వేల పైనున్న వారికి కూడా వెంటనే డబ్బులు చెల్లించాలని, మరణించిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇప్పించి ఆదుకోవాలని కోరారు. చివరి బాధితునికి చివరి పైసా వచ్చేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామని, అగ్రిగోల్డ్ బాధితులకు సీపీఐ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. బండి శ్రీనివాసరావు, చెరుకూరి శశి, గుమ్మడి సత్యనారాయణ, సాల్మన్, జిలేబి రవి పాల్గొన్నారు.

**తాడేపల్లి** : అగ్రిగోల్డ్ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కంచర్ల కాశయ్య మాట్లాడుతూ కస్టమర్ల ఒత్తిడితో తల తాకట్టు పెట్టి కస్టమర్లకు చెల్లించిన అకౌంట్లు తాలూకు డబ్బును నేరుగా ఆయా ఏజెంట్లకు చెల్లించునట్లు చేసి వారిని ఆదుకోవాలని అన్నారు. అగ్రిగోల్డ్ ఏజెంట్ల ఆత్మహత్యలు చేసుకోకుండా తగు న్యాయం చేయాలన్నారు. బాధితులందరికి వెంటనే డిపాజిట్ సొమ్ము చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితులు కోణిశెట్టి భాస్కరరావు, ఒక్కలగడ్డ శ్రీనివాసరావు, కూరపాటి శ్రీధర్, కె.సౌరి రాయన్న, షేక్ బాషా, ఎండి మహబూబ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

**మంగళగిరి** : అగ్రిగోల్డ్ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చిన్ని తిరుపతయ్య, కార్యదర్శి గౌరీ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మంగళగిరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్టమర్ల ఒత్తిడితో తల తాకట్టు పెట్టి కస్టమర్లకు చెల్లించిన అకౌంట్లు తాలూకు డబ్బును నేరుగా ఆయా ఏజెంట్లకు చెల్లించునట్లు చేసి వారిని ఆదుకోవాలని అన్నారు. అన్యాక్రాంతమవుతున్న అగ్రిగోల్డ్ ఆస్తులు విశాఖ జిల్లాలోని యారాడ, మన్యం జిల్లాలోని నాగవల్లి ప్రాజెక్టు, వైఎస్సార్ కడప జిల్లాలోని ప్రొద్దుటూరు తదితర ఆస్తులు విషయంపై తక్షణమే విచారణ జరిపించి అక్రమ అమ్మకాలకు పాల్పడుతున్న వారిని, వారికి సహకరిస్తున్న సీనియర్ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులందరికీ కూడా సత్వరం న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, చిన్ని సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, జవహర్ జానీ, అగ్రిగోల్డ్ బాధితులు పెలం కృష్ణ, గంజి శ్రీను, చక్రధర్, బాబు, సుధాకర్, నరసింహారావు పాల్గొన్నారు.

**తెనాలి** : ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవాన్ని తెనాలిలో సోమవారం ఏఐటియుసి తెనాలి డివిజన్ అధ్యక్షుడు, ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అడిషినల్ జనరల్ సెక్రటరీ ఎస్.గురుబ్రహ్మం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలందరికి సంపూర్ణ స్వతంత్రం, స్వేచ్ఛ, సమానత్వంతో పాటు కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ ఆశయంగా ఏఐటీయూసీ పని చేస్తుందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలోను కీలక పాత్ర పోషించిందన్నారు. విద్యుత్ రంగంలో కార్మికుల ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న సంఘం ఏఐటీయూసీ అసంఘటిత కార్మికుల సమస్యల కోసం ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగానే ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తొలుత ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మునిపల్లి శ్రీకాంత్, జె.వి.జీ.రాంబాబు, డివిజన్ నాయకులు వెంకటేశ్వరరావు, సత్య శివరాం, సురేష్, శ్రీనివాస్, గోపి, ఖాన్, బి.గోపి, ప్రవీణ్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమానికే ఏఐటీయూసీ ఆవిర్భావం..

**విశాలాంధ్ర-గుంటూరు** : ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గుంటూరు జీజీహెచ్ ఆటో స్టాండ్ వద్ద ఏఐటీయూసీ పతాకాన్ని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ మేడా హనుమంతరావు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి అకిటి అరుణ్ కుమార్, ది గుంటూరు ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు కూరాకుల రాంప్రసాద్, మంగా శ్రీనివాసరావు, జీజీహెచ్ స్టాండ్ నాయకులు నందూరి రోశయ్య, సతీష్, ఏసోబు, ఎస్.రాము, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**బ్రాడీపేట శానిటరీ డివిజన్‌లో:** ఏఐటీయూసీ 103వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక బ్రాడీపేట శానిటరీ డివిజన్ వద్ద ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ నాయకులు కోట మాల్యాద్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, దశరథ, సాగర్, లక్ష్మి, ఆదినారాయణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**వాటర్ హాకర్స్ ఆధ్వర్యంలో:** గుంటూరు నగర వాటర్ హాకర్స్ హరహర మాహల్ సెంటర్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 103వ వార్షికోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ పతాకాన్ని యూనియన్ గౌరవాధ్యక్షులు కోట మాల్యాద్రి సోమవారం ఆవిష్కరించారు. యూనియన్ నాయకులు సురేష్, శ్రీను, ధూపాటి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**జీజీహెచ్‌లో:** ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వడ్డె బాలయ్య ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సోమవారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి ముఖ్యఅతిధిగా విచ్చేసి ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ మేడా హనుమంతరావు, బ్రాంచి నాయకులు కె.వెంకటేశ్వరరావు, వి.నాగరాజు, ఐ.వెంకటేశ్వరరావు, ఆర్.కోటేశ్వరరావు, డి.కుమార్ రాజా, బీజే బాలాజీ, సీహెచ్ మంగమ్మ, మాణిక్యం తదితరులు ఉన్నారు.

**రేగుల రాఘవయ్య భవన్ వద్ద:** భారత దేశాన్ని స్వాతంత్ర్యంతో పాటు కార్మిక హక్కుల పరిరక్షణ కోసం దేశంలో ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని ముఠా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన ఆంజనేయులు అన్నారు. ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నగర ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చల్లా చిన ఆంజనేయులు మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం నిరంతరం అనేక పోరాటాలు

### ఘనంగా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

నిర్వహించి కార్మికులకు పనిభద్రత, ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాడ్యుటీ, పనిగంటల తగ్గింపు ఇతర సౌకర్యాలను కార్మికులకు అందించిన ఘనత ఏఐటీయూసీకి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర గౌరవాధ్యక్షులు జి.సురేష్‌బాబు, అధ్యక్షులు రావుల అంజిబాబు, నగర నాయకులు అమ్మిశెట్టి శివ, పోనుగోటి వెంకటరెడ్డి, ముసల లక్ష్మయ్య, పప్పుల రోశిరెడ్డి, ఏ.అంజనేయులు, ఆదం, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

**విశాలాంధ్ర-పెదకాకాని** : ఏఐటీయూసీ జాతీయ పిలుపుమేరకు సోమవారం 103వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణతో పాటు 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల మహిళా సంఘం నాయకురాలు రెంటాల కుమారి అధ్యక్షత వహించగా మండే రవీంద్రబాబు జాతీయ జెండా ఆవిష్కరించగా, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ బ్రిటిష్ హయాంలోనే 44 కార్మిక చట్టాలను సాధించిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందని ఇప్పటివరకు కూడా ఆ చట్టాలను కాపాడుకున్నామని, మోదీ ప్రభుత్వం 44 చట్టాలను నీరుగార్చి నాలుగు జోసులుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కేతినేని అగస్టీన్, వెనిగండ్ల సీపీఐ గ్రామ కార్యదర్శి బుల్ల బాబురావు, గోపి సుబ్బారావు, కట్టెబోయిన శ్రీనివాసరావు, బండి శ్రీనివాసరావు, సిహెచ్ విజయలక్ష్మి, చెరుకూరి శశి బాబు, సాంబయ్య, సాల్మన్, బ్రహ్మయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

**విశాలాంధ్ర-గురజాల** : ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురజాలలోని మందపాటి నాగిరెడ్డి భవన్లో ఏఐటీయూసీ జెండాని గురజాల ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి బొప్పూరి బాబురావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదట కార్మిక సంఘం కార్మిక హక్కుల కోసం పోరాడిన మొట్టమొదటి జెండా ఏఐటీయూసీ అని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఉద్యోగుల, కార్మికుల హక్కుల సాధనకు మరింత కృషి చేస్తున్న జెండా మన ఏఐటీయూసీ జెండా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సభ్యులు గోవిందా చారి, బ్రహ్మాచారి, షేక్ మౌలాలి, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

**విజయపురిసౌత్** : ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవాన్ని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇలాసాగరం సత్యనారా యణ ఆధ్వర్యంలో సోమవారం విపిసౌత్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ మాచర్ల టౌన్ సెక్రెటరీ మిద్దెపోగు బాబురావు మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో లక్షలాది మంది కార్మికుల హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో చట్ట సవరణలకు పాల్పడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. ఇప్పటికైనా పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేలా కార్మిక సంఘాలన్నీ ఏకం కావాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో ఏఐటీయూసీ కార్మిక సంఘాల బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.నాగేశ్వరరావు, సిద్ధల దానియేలు, నెలటూరి ఇశ్రాయేలు, జి.ఆంజనేయులు, ఎం.కోటేశ్వరరావు, షేక్ అబ్దుల్లా, దాసు, సిహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**పొన్నూరు** : కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే భారతదేశంలోనే మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు పేర్కొన్నారు. ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పొన్నూరు పట్టణంలోని పలుచోట్ల ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగాయి. ఏటీసీ కార్యాలయం, ఐలాండ్ సెంటర్, రేపల్లె బస్టాండ్ వద్ద గల ఆటో స్టాండ్, బాపట్ల బస్టాండ్, కసుకర్రు రోడ్డు తదితర ప్రాంతాలలో జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ సందర్భంగా ఆరేటి రామారావు మాట్లాడుతూ ఏఐటీయూసీ 103 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల రక్షణకై పనిచేస్తుందన్నారు. ఏఐటీయూసీ పొన్నూరు పట్టణ కార్యదర్శి జంపని గోవిందరాజు మాట్లాడుతూ ఏర్పాటు చేసుకున్న అనేక పరిశ్రమలను ఈనాడు బీజేపీ ప్రభుత్వం అంబానీ, ఆదానీల వంటి ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతుందని దుయ్యబట్టారు. రమణ కార్మికుల సంఘ నాయకుడు మిక్కిలి జాన్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని తద్వారా సంక్షేమ ఫలాలను క్లెయిమ్‌లను పరిష్కరించుకొనేందుకు వీలవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.ఏడుకొండలు, మరియదాసు, రంగా, వెంకటేశ్వరరావు, బుజ్జి కోటి తదితరులు పాల్గొన్నారు.

**మంగళగిరి** : ఏఐటీయూసీ మంగళగిరి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపన దినోత్సవం వేడుకలు సోమవారం మంగళగిరి వేములపల్లి శ్రీకృష్ణ భవన్ కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జండాను నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల కాశయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 103 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని, ఆనాడు బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా కార్మికులందరినీ ఒక తాటి మీదకి తీసుకువచ్చి పోరాటం నిర్వహించిందని, ఎందరో మహానుభావులు వాళ్ల ప్రాణాలను తృణప్రాయంగా అర్పించడం జరిగిందని వారి త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వతంత్రం అని వారన్నారు. కానీ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల్ని రద్దుచేసి రాక్షస ఆనందాన్ని పొందుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళగిరి ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు చెందవలసిన దేశ సంపద మొత్తాన్ని బీజేపీ ప్రభుత్వం ఆదానీ, అంబానీ లాంటి వ్యక్తులకి తాకట్టు పెడుతుందని అన్నారు. ఏఐటీయూసీగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని రానున్న కాలంలో కార్మిక వర్గాన్ని చైతన్యవంతులను చేస్తూ పోరాటాలు ముందుకు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, మంగళగిరి ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి గండికోట దుర్గారావు, గౌరవాధ్యక్షులు నందం బ్రమేశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, జవర్ జానీ, తాడిశెట్టి శ్రీనివాసరావు, దూపాటి రాయుడు, ముద్రపోయిన శ్రీను, యార్ల హరిబాబు, కటారి వీరభద్రరావు, వేల్పూరి తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

**తాడికొండ** : మండల కేంద్రమైన తాడికొండ, పొన్నెకల్లు గ్రామాలలో సోమవారం ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఏఐటీయూసీ రాజధాని ప్రాంత కార్యదర్శి జీవీ రాజు జెండా ఆవిష్కరణ చేశారు. రాజు మాట్లాడుతూ కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్ రావు, పార్టీ నాయకులు జాల మరియదాస్, ఖమ్మంపాడు దేవుని దయ, రామినేని శివశంకర్, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, మల్లవరపు శ్రీనివాసరావు, నూతక్కి వీరయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**వినుకొండ** : ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వినుకొండ పట్టణంలోని శివయ్య స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆఫీసుపైన ఆర్.వందనం ఆవిష్కరించగా, ఏఐటీయూసీ అరుణ పతాకాన్ని శివయ్య స్థూపం సెంటర్‌లో ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ 103 సంవత్సరాల మహోజ్వల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భారతదేశంలో ప్రప్రథమ కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. దేశంలోని కార్మిక వర్గానికి దిక్సూచిగా కార్మికులకు హక్కులు సాధించి పెట్టడంలో, సాధించిన హక్కులను కార్మికులకు వర్తింపజేయునట్లుగా పోరాటాలు నడిపి సమ్మె హక్కు వేతనాల పెంపుదల హక్కు సెలవుల హక్కు కార్మికుల కుటుంబాలకు ఆరోగ్యం కోసం వైద్యం విద్య అందే విధంగా హాస్పటల్ సౌకర్యాల కోసం సాధించిన హక్కు మహిళా కార్మికులకు ప్రత్యేక హక్కులు సాధించబడటం ఏఐటీయూసీ పోరాటాల ఫలితమేనన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్మిక హక్కులను కాలరాస్తున్న విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కొండముట్ల చిన్న సుభాని, ఆర్.వందనం, సీపీఐ నాయకులు ఏ.పవన్ కుమార్, షేక్ మస్తాన్, జల్లి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్మికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

**భట్టిప్రోలు** : కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుంత్వాల విదానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడాలని సీపీఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్ని పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ భారతదేశంలో తొలి కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా కార్మికులందరినీ ఒక తాటి మీదకి తీసుకువచ్చి పోరాటం నిర్వహించిందని ఎందరో మహానుభావులు వాళ్ల ప్రాణ త్యాగాలని తృణప్రాయం అర్పించడం జరిగిందన్నారు. కానీ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ కార్మిక చట్టాన్ని రద్దుచేసి ఆనందాన్ని పొందుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ సంక్షమ బోర్డును నిరీవర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఒబులశెట్టి రమేష్, టి. రాఘురాం ప్రసాద్, బట్టు ప్రసాద్, బాజ్జి తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **SREERAM VENKATA SUBBAIAH** (Old Name), S/o. Sriram Krishna Murthi R/o. D.No.3-31/7, Pasumarru Village, Chilakaluripet Mandal, Palnadu District - 522616, A.P., Have changed my name to **SRIRAM VENKATA SUBBAIAH**. Hereafter my name is known as **SRIRAM VENKATA SUBBAIAH**.

**CHANGE OF NAME**

I, **ELLENGEVELIL JACOB GEORGE** (Old Name), S/o. (Late) E D GEORGE R/o. D.No.5-88-7, Elenjivelil 3rd Line, Lakshmipuram, Guntur, Guntur District - 522007, A.P., Have changed my name to **JACOB GEORGE**. Hereafter my name is known as **JACOB GEORGE**.

# అగ్రిగోల్డ్ బాధితుల బకాయిలు విడుదల చేయాలి

**విశాలాంధ్ర-నరసరావుపేట :** రాష్ట్రవ్యాప్తంగా అగ్రిగోల్డ్ బాధితుల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులు సోమవారం నరస రావుపేట తహశీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల జెండా లతో నిరసన ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ సంస్థకు రూ.20 వేల డిపా జిట్లు చెల్లించిన బాధితులు సుమారు 12 లక్షల మంది ఉన్నారని, వారికి ప్రభుత్వం వెంటనే డబ్బులు చెల్లించా లని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ఆరు నెల ల్లోగా అగ్రిగోల్డ్ బాధితులకు నష్టపరిహారం చెల్లిస్తానని హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రి తన హామీని నిలబెట్టు కోవాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐటీయూసీ జిల్లా నాయ కులు బూదాల శ్రీనివాసరావు, వైదన వెంకట్, పిన్నబో యిన వెంకటేశ్వర్లు, యు.రాజు, ఏ.పవన్ కుమార్, వందనం, అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

**బొల్లాపల్లి :** అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బొల్లాపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. బొల్లాపల్లి మండల సీపీఐ కార్యదర్శి పిన్నిపోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించి ఆత్మహత్యలు జరగకుండా కాపాడమని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ కేసును వాయిదాల పేరుతో కాలయాపన జరుగుతుందని, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కేసు విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వాగ్దానం ప్రకారం ఆత్మహత్యలకు గురైన బాధితుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. ఏసు, మల్లికార్జున రావు, మస్తాన్, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఈపూరు :** అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే చెల్లింపులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు ఊట్లా రామారావు, సత్యానందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఈపూరు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సీహెచ్ విజయ జ్యోతి కుమారికి అగ్రిగోల్డ్ బాధితులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాలకులు మారినా అగ్రిగోల్డ్ బాధితులకు బాధలు, తిప్పలు తప్పడం లేదన్నారు. బాధితులకు రూ.20 వేలలోపు బాండ్లను పరిశీలన చేసి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న అగ్రిగోల్డ్ ఆస్తులను అమ్మేసి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను ఆరు నెలల లోపు పరిష్కరిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదన్నారు. ఇప్పటికే రెండు వందలమంది పైబడి అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మ హత్యల పాలయ్యారని, ఇచ్చిన మాట ప్రకారం వారికి పూర్తి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూరే అప్పారావు, సైదులు, పరమేష్, అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

**దాచేపల్లి :** అగ్రిగోల్డ్ బాధితులు ఎదుర్కొం టున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మందపాటి రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేశ్వర నాయక్‌కు వినతిపత్రాన్ని ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ బాధితులకు ఆరు మాసాలలో పూర్తి న్యాయం చేకూరు స్తానని కోర్టు విషయం కంపెనీ విషయం తాను చూసుకుంటానని ముఖ్యమంత్రి గత ఎన్నికల ముందు చెప్పారు. రూ.20 వేల లోపు బాధితులకు న్యాయం చేశారని మిగిలిపోయిన బాధితులందరికీ కూడా సత్వరం న్యాయం చేయాలని కోరారు. సీపీఐ సీనియర్ నాయకులు తెల్కాకుల సత్యనారాయణ, బుర్రి కృష్ణారెడ్డి, షేక్ గాలిసా, పత్తిపాటి వెంకట నాగరాజు, సయ్యద్ సైదా, దానం వెంకటేశ్వర్లు, బత్తుల రవి, షేక్ సైదా, జానీ, సైదులు, టి.స్వామి, లంక శాంతి. వేముల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

**కారెంపూడి :** అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల గౌరవాధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ రూ.20 వేలలోపు వారికి కొంత న్యాయం చేశారని, రూ.20 వేల పైన బాధితులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పోరాట ఫలితంగా రూ.20 వేల వరకు ఇప్పించారన్నారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాసుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరాకుల వెంకట శివయ్య, ఇందూరు శ్రీనివాసరావు, సూరె హనుమంతరావు, ఎం.కోటిరెడ్డి, నూనె వెంకటేశ్వర్లు, గాలం శీను, సుభాని తదితరులు పాల్గొన్నారు.

**పెదకూరపాడు రూరల్ :** అగ్రిగోల్డ్ బాధితులు ఎదుర్కొం టున్న సమస్యలను వెంటనే పరి ష్కరించాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసి యేషన్ గౌరవాధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెదకూరపాడు అగ్రిగోల్డ్ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సూపర్‌వైజర్ నిర్మల కృష్ణకు వినతిపత్రాన్ని ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ బాధితులకు ఆరు మాసాలలో పూర్తి న్యాయం చేకూరుస్తానని కోర్టు విషయం కంపెనీ విషయం తాను చూసుకుంటానని ముఖ్యమంత్రి గత ఎన్నికల ముందు చెప్పారని, మిగిలిన బాధితులందరికీ కూడా సత్వరం న్యాయం చేయాలని కోరారు. అగ్రిగోల్డ్ ఏజెంట్ల ఆత్మహత్యలు చేసుకోకుండా తగు న్యాయం చేయాలన్నారు. ఒకే పేరున ఒకటికి మించి బాండ్లు ఉన్నప్పటికీ డబ్బు చెల్లించి మేలు చేకూర్చాలని కోరారు. సీపీఐ పెదకూరపాడు పట్టణ కార్యదర్శి పరగటి రాజు, నందిగ దాస్, రాంబాబు, నాగరాజు పాలొన్నారు.

**పెదకూరపాడు రూరల్ :** అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని పెదకూర పాడు నియోజకవర్గ సీపీఐ కార్యవర్గ సభ్యులు పున్న కోటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన అచ్చంపేటలో సోమవారం అగ్రిగోల్డ్ ఏజెంట్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం నిరసన వ్యక్తం చేసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ పద్మావతికి అందజేశారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి అధికా రంలోకి వస్తే అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. సీఎం అయ్యాక రూ.20 వేల లోపు వారికి ఇవ్వటం జరిగిందని, మిగతా డబ్బులు కూడా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండల సీపీఐ కార్యదర్శి మధుబాబు, సంపంగి ఏడుకొండలు, నరసింహారావు, అసిన్, ప్రసాదు, నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరు

**విశాలాంధ్ర-చిలకలూరిపేట రూరల్ :** మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని కార్మిక లోకం ఐక్యంగా నిలబడి వాటిని తిప్పికొట్టాలని సీపీఐ ఇన్‌చార్జి ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ తెలిపారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏఐటీయూసీ పతాకాన్ని భవననిర్మాణ కార్మిక సంఘం చిలకలూరిపేట అధ్యక్షుడు సుభానీ మేస్త్రి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 31వ 1920లో ఏఐటీయూసీ ఆవిర్భావించిన అనంతరం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిందని వివరించారు. సుదీర్ఘ కాలంగా కార్మికుల సమస్యల సాధనకు, కార్మికుల పోరాటాలకు అండగా నిలిచిందని, దేశ స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు చేసిందని అన్నారు. కార్మికవర్గ మంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, భవన నిర్మాణ కార్మికసంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాసా సాంబయ్య, ఏపీ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, నాయకులు బొంతా భగత్‌సింగ్, మహిళా సమాఖ్య నాయకులు బి.లలిత, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మంత్రునాయక్, బి.హనుమంతరావు, నాయుడు శివ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యేగయ్య, జయరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులు సాధించిన ఘనత ఏఐటీయూసీదే..

**విశాలాంధ్ర-ఈపూరు :** కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తూ, కార్మికుల హక్కులు సాధించుకుంటున్న ఏకైక యూని యన్ ఏఐటీయూసీ అని సీపీఐ నాయకులు ఊట్ల రామారావు, సత్యా నందం అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులో ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లా డుతూ కార్మిక సంఘాలకు ఏఐటీయూసీ తల్లి లాంటిదని, దేశంలో సమరశీల పోరాటాల చరిత్ర ఏఐటీయూసీదేనని అన్నారు. ఆశ, మిడ్ డే మీల్స్, స్కూల్ స్వీపర్స్, అంగన్‌వాడీ స్కీం వర్కర్స్ సమస్యలపై ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు చేస్తుంద న్నారు. సూరే అప్పారావు, కొప్పెర పరమేష్, సైదులు పాల్గొన్నారు.

**సత్తెనపల్లి :** పట్టణంలో సోమవారం ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్ఎస్‌పీ కార్యాలయాల వద్ద ఏఐటీయూసీ పతాకాన్ని ఎన్ఎస్‌పీ కెనాల్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య ఆవిష్కరించారు. గార్లపాడు సెంటర్‌లో ఏఐటీయూసీ పతాకాన్ని ఏఐటీయూసీ సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు కంభాల శ్రీనివాస్, అమరావతి బస్‌స్టాప్ వద్ద ఏఐటీయూసీ పతాకాన్ని ఏఐటీయూసీ సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి పి.యిర్మీయా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీత పట్టణ అధ్యక్షులు డియర్ మస్తాన్, ఎల్.గార్లపాడు పాయింటు ఆటో యూనియన్ అధ్యక్షులు జొన్నలగడ్డ నాగయ్య, ఉపాధ్యక్షులు శంకరు, చిరంజీవి, పాకాలపాడు ఆటో యూని యన్ నాయకులు బాజీ, అమరావతి ఆటో పాయింట్ యూనియన్ నాయకులు చిలక చంటి, పంతులు, ఏపీ ఎన్జీవో సత్తనపల్లి తాలూకా ప్రధాన కార్యదర్శి కె.నరసింహారావు, కెనాల్స్ యూనియన్ సీనియర్ నాయకులు వీరబాబు, శంకరు, సాంబశివరావు, కంభాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**దాచేపల్లి :** కార్మిక చటాలను అమలు చేయ డంలో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐటీయూసీ నాయకులు వేముల వెంకటరెడ్డి అన్నారు. సోమవారం స్థూపం సెంటర్‌లో 103వ వ్యవస్థాపక దినోత్సవం జరిగింది. ఏఐటీయూసీ అరుణపతాకాన్ని దానం వెంకటేశ్వర్లు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లంక శాంతి, టి.స్వామి, టి.రామకృష్ణ, షేక్ జాన్ సైదా, దానం వెంకటేశ్వర్లు, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, మందపాటి రమణారెడ్డి, ఎం.రామిరెడ్డి, బుర్రి కృష్ణారెడ్డి, షేక్ గాలీషా, టి.సత్యనారాయణ, బి.రవి పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక అభ్యుదయానికి ఏఐటీయూసీ కృషి..

**విశాలాంధ్ర-నరసరావుపేట :** దేశంలో కార్మికులు, కర్షకుల అభ్యుదయం కోసం గత 103 ఏళ్లుగా ఏఐటీయూసీ కార్మిక సంఘం కృషి చేస్తుందని పల్నాడు జిల్లా ఏఐటీయూసీ కన్వీనర్ కాసా రాంబాబు అన్నారు. ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంపై జాతీయ జెండాను, కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండాను కసా రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో ఏఐటీయూసీ ఆవిర్భవించిందని, దేశ స్వతంత్ర సంగ్రామంలో ముఖ్య పాత్ర పోషించిందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా కార్మికులందరినీ ఒక తాటి మీదకు తీసుకొచ్చి పోరాటం నిర్వహించిందన్నారు. ఈ పోరాటంలో ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగం చేశారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక చట్టాలను రద్దు చేసి శునకానందం పొందుతున్నారని అన్నారు. రానున్న కాలంలో కార్మిక లోకాన్ని మరింత చైతన్యపరిచి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు చేసేందుకు సంసిద్ధం చేస్తామని రాంబాబు అన్నారు. అంతకుముందు ఏఐటీయూసీ జెండాలతో కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు బూదాల శ్రీనివాసరావు, అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర నాయకురాలు జె.హెల్డా ఫ్లోరెన్స్, శోభ, కృష్ణ సూరి, పున్నయ్య, యాకోబు, యు.రాజు, హుస్సేన్, నాగేశ్వరరావు, అంకారావు, జక్రం, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

**విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ :** స్పందనలో వచ్చిన ప్రతి సమస్యను తప్పనిసరిగా పరిష్కరించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్పందన హాల్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ(స్పందన) కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను తెలియజేసి పరిష్కరించుకునేందుకు వినతిపత్రాలను అందజేశారు. వినతులను అధికారులకు అందజేసి, వాటికి వెంటనే పరిష్కార మార్గం చూపాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఆదేశించారు. మండల, డివిజన్, జిల్లా అధికారులంతా సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామన్నారు. వినతులను ఇన్‌ఛార్జి కలెక్టర్, పులిచింతల ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ వసంత బాబు స్వీకరించారు. మొత్తం 185 వినతులు వచ్చినట్లు తెలిపారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

**విశాలాంధ్ర-చిలకలూరిపేట రూరల్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలలో భాగంగా అగ్రిగోల్డ్ కస్టమర్లకు, ఏజెంట్లకు నష్టపోయిన పూర్తి డబ్బులు చెల్లించి సత్వరమే న్యాయం చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ డిమాండ్ చేశారు. సోమవారం అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మద్దతు పలికిన సుబ్బాయమ్మ మాట్లాడుతూ రూ.20 వేల పైనున్న వారికి కూడా వెంటనే డబ్బులు చెల్లించాలని, మరణించిన బాధిత కుటుంబాలను రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇప్పించి ఆదుకోవాలని, చివరి బాధితుడికి చివరి పైసా వచ్చే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా కార్యదర్శి మంత్రు నాయక్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెంటనే బాధితులకు డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బి.హనుమంతరావు, రామయ్య, డి.శివనాగేశ్వరరావు, జి.సుబ్బారావు, నాయకులు నాయుడు శివ, బి.భగత్ సింగ్, బి.లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ జి.సుజాతకు వినతిపత్రం అందజేశారు.

**రొంపిచర్ల :** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలంటూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సంస్థలో ఎక్కువమంది పేదప్రజలు డిపాజిట్లు చేసి మోసపోయారని అన్నారు. కూలీ పనులు ద్వారా సంపాదించిన నగదును తమ కుటుంబ అవసరాల కోసం, తమ పిల్లల చదువులు, వివాహం కోసం అగ్రిగోల్డ్ సంస్థలో డిపాజిట్లు చేయగా మోసం చేయటంతో తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఈ సంస్థలో ఏజెంట్లుగా పనిచేసిన వారు సంస్థ చేసిన మోసానికి గురై ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ జె.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రొద్దా అంజిరెడ్డి, మండల నాయకులు చిట్యాల శ్రీనివాసరెడ్డి, తానం మత్తయ్య, పిడెం హుస్సేన్, అగ్రిగోల్డ్ ఏజెంట్లు, బాధితులు పాల్గొన్నారు.

## ఏఎంజీ ఆధ్వర్యంలో ఐక్యతా పరుగు ర్యాలీ

**విశాలాంధ్ర-చిలకలూరిపేట రూరల్ :** స్వచ్ఛంద సేవా సంస్థ ఎంఎంజీ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఐక్యత కోసం పరుగు ర్యాలీని సోమవారం నిర్వహించారు. ఏఎంజీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి ఆదేశాల మేరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం కార్యక్రమంలో భాగంగా కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు నిర్వహించిన ఈ ర్యాలీని సంస్థ సీఏ ఓబీ మాసిలామని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి నిర్మాణానికి పునాది వేసిన మహోన్నత వ్యక్తి వల్లభాయ్ పటేల్ అన్నారు. భారతదేశం ఐక్యంగా ఉండేందుకు ఆయన కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా ఏఎంజీ సంస్థ నుంచి నర్సరావుపేట సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇంచార్జ్ ప్రిన్సిపల్ బి.సుకన్య, ఎన్ఎస్ఎస్ అధికారులు మౌనిక, సరళ తదితరులు పర్యవేక్షించారు.

## నాగాంజనేయులుకు మాతృ వియోగం

**విశాలాంధ్ర-రేపల్లె :** బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శి పి.నాగాంజనేయులు మాతృమూర్తి పి.కోటేశ్వరమ్మ(71) ఆదివారం రాత్రి ఆయన నివాస గృహంలో తుదిశ్వాస విడిచారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీపీఎం నాయకురాలు డి.రమాదేవిలు కోటేశ్వరమ్మ మృతికి సంతాపం తెలిపారు. సోమవారం సీపీఐ నాయకులు గొట్టుముక్కల బాలాజీ, పి.బిక్షాలు, శివశంకర్, ముత్యాల వెంకటేశ్వర్లు, ఎస్.శ్రీనివాసరావు, సీపీఎం నాయకులు సీహెచ్ మణిలాల్, బీఎన్‌కే ప్రసాద్, వేములపల్లి వెంకట్రామయ్యలు కోటేశ్వరమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## అంగన్‌వాడీ సిబ్బందికి కనీస వేతనం ఇవ్వాలి

**విశాలాంధ్ర-రేపల్లె :** అంగన్ వాడీ కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వాలని అంగన్ వాడీ రాష్ట్ర నాయకులు ధనలక్ష్మి డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలపై ఒత్తిడి తగ్గించాలని కోరారు. అంగన్ వాడీ సిబ్బందికి సుప్రీం కోర్టు తీర్పు అమలు చేసి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం

**విశాలాంధ్ర - నిజాంపట్నం :** సమాజానికి వాసవి క్లబ్ చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని జిల్లా మెంబర్‌షిప్ గ్రోత్ ఇన్చార్జ్ కాళ్లేపల్లి గౌరీ శంకర్ కొనియాడారు. మండలంలోని అడవులదీవి గ్రామానికి చెందిన డీటీవీఎస్ సుధాకర్ ఈ సంవత్సరం జూన్ నెల 2వ తేదీన మరణించడంతో అయన కుమారుడైన పూర్ణచంద్రరావుకు వాసవి కుటుంబ సురక్ష పథకం ద్వారా వచ్చిన రూ.1,08,200 రూపాయల చెక్కును సోమవారం వాసవి క్లబ్ ప్రతినిధులు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వాసవి క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని, దానితో పాటు ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ముందుంటుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీసర్ ఎందూరి వాసు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ ఎందూరి రత్నప్రియ, వాసవిక్లబ్ నిజాంపట్నం ప్రెసిడెంట్ మాజేటి విజయకుమార్, వనితా క్లబ్ ప్రెసిడెంట్ మాజేటి శైలజ సభ్యులు కొల్లిపర శ్రీనివాసరావు, దేసు గోవర్ధన్ రావు, కొల్లిపర బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా ఎర్రజెండ రెపరెపలు

**విశాలాంధ్ర - బాపట్ల :** కార్మికుల హక్కుల సాధన కోసం ఏర్పడిన ఏఐటీయూసీ 103వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్ల జిల్లాలో ఎర్రజెండా రెపరెపలాడింది. జిల్లా కేంద్రం బాపట్ల, కర్లపాలెం మండలంలో ప్రతీ పంచాయతీలో కార్మికులతో కలిసి నాయకులు జెండా ఎగరవేశారు. బాపట్ల జిల్లా కేంద్రంలో అధ్యక్ష కార్యదర్శి షేక్ కరిముల్లా, ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామేల్‌లు జెండా ఎగరవేసి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన కార్మిక హక్కుల సాధన కోసం పోరాటాలను ప్రారంభించిందన్నారు. కార్మికులకు రక్షణగా అండగా ఉండి లబ్ధి చేకూరి 44 కార్మిక చట్టాలను ఏఐటీయూసీ పోరాటాల ద్వారా సాదించిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటీకరణ చేసేందుకు ప్రభుత్వాలు ముందుకు వచ్చిన ప్రతిసారి పోరాటాలు చేసిన ఘనత ఏఐటీయూసీకే దక్కిందన్నారు. అసంఘటిత కార్మికులకు పని భద్రత

### ఘనంగా ఏఐటీయూసీ వార్షికోత్స వేడుకులు

కల్పించాలని నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని మోటారు రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. భవన నిర్మాణ రంగ కార్మికులు 1996 ఏడాదిలో ఉన్న చట్టాన్ని అమలు చేయాలన్నారు. పెంచిన ఈ చలాన్లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.అంజిరెడ్డి, సింహాద్రి, శవనం హరిబాబురెడ్డి, షేక్ షబ్బీర్, కత్తి రాజేష్, గుమ్మడి సుబ్బారావు, మల్లెల ఇశ్రాయేలు, మున్నవాడ రాఘవాచారి, నిజాంపట్నం శేఖర్, అక్కల నాగిరెడ్డి, నాంచారయ్య, శ్రీనివాసరావు, బక్కా వెంకటరామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలి

**విశాలాంధ్ర-రేపల్లె :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధా నాలపై కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొటుముక్కల బాలాజీ పిలుపునిచ్చారు. ఏఐటీ యూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవం పురస్క రించుకొని స్థానిక ఎఫ్‌సీఐ గోడౌన్స్ వద్ద ఏఐ టీయూసీ పతాకాన్ని హమాలి కార్మికుడు రవీంద్ర ఆవిష్క రించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ దేశం లో తొలి కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. ఆనాడు బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా కార్మికులంద రినీ ఒక తాటి మీదకి తెచ్చి పోరాటం నిర్వహించిందని ఎందరో మహానుభావులు వాళ్ల ప్రాణ త్యాగాలని తృణప్రాయం అర్పించడం జరిగిందన్నారు. కానీ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ కార్మిక చట్టాన్ని రద్దుచేసి ఆనందాన్ని పొందుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపద మొత్తాన్ని బీజేపీ ప్రభుత్వం ఆదాని, అంబానీ లాంటి వ్యక్తులకు దేశ సంపదను దోచిపెడుతున్న విధానాలను ఏఐటీయూసీగా వ్యతిరేకిస్తున్నామని రానున్న కాలంలో కార్మిక వర్గాన్ని చైతన్యవంతులను చేస్తూ రాజీలేని పోరాటాలను కొనసాగిస్తామని బాలాజీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పి.బిక్షాలు, చొక్కాకుల శివశంకర్, సిరంశెట్టి శ్రీనివాసరావు, హమాలి కార్మికులు రాజమోహన్, వసంతరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పోతురాజు జెండాను ఆవిష్కరించారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: కలెక్టర్

**విశాలాంధ్ర - బాపట్ల :** కార్తీక మాసంలో సముద్ర స్నానాలు చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. కార్తీక మాసంలో సముద్ర స్నానాలు చేసే ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తీసుకోవలసిన చర్యలపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సముద్ర స్నానాలు ఆచరించడానికి లక్షల సంఖ్యలో బాపట్ల సూర్యలంక, చీరాల ఓడరేవు, రామాపురం తీరాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సముద్ర తీర ప్రాంతంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు కలెక్టర్ సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. సముద్ర స్నానాలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పంచాయితీ అధికారులను ఆదేశించారు. రామాపురం, ఓడరేవు,సూర్యలంక,బీచ్‌ల వద్ద గజ ఈతగాళ్ళు, పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అన్ని ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు,అదనపు ఎస్.పి మహేష్, మత్స్య శాఖ జె.డి సురేష్,జిల్లా పంచాయతీ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ ,తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

**విశాలాంధ్ర - నిజాంపట్నం :** సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. స్థానికులు, తోటి మత్స్యకారులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపట్నం గ్రామానికి చెందిన మోపిదేవి వెంకటేశ్వరరావు (55) శివరామకృష్ణ అనే వ్యక్తికి చెందిన ఇండ్ ఏపీ జీ4ఎమ్ఎమ్ 1429 బోటులో ఈ నెల 28వ తేదీన సముద్రంలో చేపల వేటకు బయలుదేరాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి బోటులో నుంచి సముద్రంలో వేసిన చేపల వలను లాగుతుండగా ప్రమాదవశాత్తు సముద్రంలో జారీ పడిపోయాడు. దీంతో అప్రమత్తంమైన తోటి మత్స్యకారులు వెంటనే సముద్రంలో దూకి వెంకటేశ్వరరావును బయటకి తీసుకొచ్చినప్పటికీ మృతి చెందాడు. ఆదివారం తెల్లవారుజామున మృతదేహాన్ని నిజాంపట్నం హార్బర్‌కు తీసుకువచ్చారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు మోపిదేవి సుధారాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిజాంపట్నం ఎస్ఐ రోశయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రభుత్వ పని తీరుకు ప్రశంసల వెల్లువ

**విశాలాంధ్ర-బాపట్ల టౌన్ :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ పనితీరును అభినందించడమే కాకుండా బాపట్లకు వైభవం తీసుకువచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రుణం తీర్చుకుంటామనడం విశేషం. సోమవారం పట్టణంలోని పాత 29వ వార్డు దర్శి పెద్దమస్తాన్ నగర్ నుంచి గడప గడప కార్యక్రమంను ప్రారంభించిన మాజీ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే కోనా రఘుపతికి ప్రజలు బ్రహ్మరథం పట్టడమే కాకుండా ముఖ్యమంత్రిపై ప్రశంస జల్లులు కురిపించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు నరాలశెట్టి ప్రకాశరావు, 29వ వార్డు సభ్యులు కోట్రా లక్ష్మీనారాయణ, అంకమ్మరావు, వెంకటేశ్వర్లు, మిరాబి, పుష్పరాజ్యం, కోట్రా కొండలు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఇందిరమ్మ

**విశాలాంధ్ర-బాపట్ల టౌన్:** దేశంలో నిరుపేదల పక్షాన పనిచేసిన నేత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించి మహిళా ఉక్కు మనిషిగా ఆమె పేరుగడించారన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 33వ వర్ధంతిని పురస్కరించుకుని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నగర్‌లో గల ఆమె విగ్రహానికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిరుపేదలకు పండ్లు, కాయలు, రొట్టెలు పంపిణీ చేశారు. నాడు అణగారిన వర్గాల కోసం సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రతి నిరుపేద కుటుంబంలో వెలుగులు నింపిన ఇందిరమ్మ మనుమడు రాహుల్ గాంధీ నేడు భారత్ జూడో పాదయాత్ర ద్వారా ప్రజలలో మమేకం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ పఠాన్ రాజేష్, కట్టా లాజర్, ఐజక్, బక్కా రోశయ్య, మహిళా నాయకురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్

**విశాలాంధ్ర-బాపట్ల టౌన్ :** అన్నం పరబ్రహ్మ స్వరూపమని పెద్దలు చెబుతారు కానీ రాష్ట్ర ప్రభుత్వానికి అవి ఏమి పట్టవని, నిరుపేదల కడుపు ఎలా కొట్టాలో తెలుసని బాపట్ల టీడీపీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ రాజు అన్నారు. గుంటూరుకు చెందిన జీబీఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ వారు బాపట్ల అన్నా క్యాంటీన్ ద్వారా 300 మంది కార్మిక, కర్షక రంగాల వారికి అన్నం పెట్టి ఆపన్న హస్తం చాటుకోవడం ఆనందంగా ఉందని వేగేశన తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అన్నా క్యాంటీన్‌లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు గొలపల్లి శ్రీనివాసరావు, శివ, ఆంధ్రేయా, అడే వంశీ తదితరులు పాల్గొన్నారు. 8వ వార్డులో అగ్ని ప్రమాదంలో పశువుల కొట్టాం కాలి దానిలో గేదే మృతి చెందడం బాధాకరమని అన్నారు. బాధితులకు ఆర్థిక సహాయం చేసి అండగా నిలబడతామని ఆయన హామీ ఇచ్చారు.

## దేశానికి పటేల్ సేవలు ఆమోఘం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశానికి చేసిన సేవలు ఆమోఘమని అల్లంవారిపాలెం జడ్పిహైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డానియల్ అన్నారు. ఆయన 147వ జయంతిని పురస్కరించుకొని జడ్పి హైస్కూల్‌తో పాటు సెయింట్ పాల్స్, సెయింట్ ఆన్స్ తెలుగుమీడియం, సెయింట్ ఆన్స్ సెంటినరీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఫిరంగిపురంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డానియల్ మాట్లాడుతూ దేశ మొదటి హోంమంత్రి సర్దార్ పటేల్ జీవితం ఆదర్శనీయమని కొనియాడారు. దేశ రక్షణ, సమగ్రత కోసం పటేల్ ఎంతో కృషి చేశారని, ఉక్కు మనిషిగా పేరు గాంచిన ఆయన సేవలు మరువ లేనివని తెలియజేశారు. కార్యక్రమంలో సెయింట్‌పాల్స్ హైస్కూల్ హెచ్‌యం శౌరయ్య, ఎంఐసీ కోఆర్డినేటర్ బెన్నా, సీఆర్పీలు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లలితా సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్‌కు 'ఏంజిల్స్' అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు : న్యూరాలజీ విభాగంలో పక్షవాత రోగులకు అందించిన నాణ్యమైన చికిత్సలకు గుర్తింపుగా 2021-22 సంవత్సరానికి గాను గుంటూరు లలితా సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్ వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూఎస్ఓ) ఏంజిల్స్ అవార్డు పొందింది. అక్టోబర్ 25 నుంచి 29 వరకు సింగపూర్‌లో జరిగిన వరల్డ్ స్ట్రోక్ కాంగ్రెస్-2022 కాన్ఫరెన్స్‌లో న్యూరోసైన్సెస్ విభాగం హెడ్ డాక్టర్ పి.విజయ ప్రతిష్టాత్మక డైమండ్ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు కేటగిరీలో మూడు అంచెలు ఉంటాయి. అందులో డైమండ్ హోదా అత్యధికం. అదేవిధంగా డాక్టర్ విజయ వరల్డ్ స్ట్రోక్ కాంగ్రెస్‌లో రెండు ఒరిజినల్ రీసెర్చ్ సైంటిఫిక్ పేపర్‌లను కూడా సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం 18 లక్షల మంది పక్షవాత బారిన పడుతున్నారని, లక్షణాలు కనబడిన వెంటనే స్ట్రోక్ రెడీ హాస్పిటల్‌కు తీసుకురాగలిగితే అత్యాధునిక చికిత్సలు ద్వారా మనిషి సాధారణ స్థితికి తేవచ్చన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం ద్వారా 80 శాతం పక్షవాతాలను నివారించవచ్చని తెలిపారు.

## కార్మిక చట్టాల అమలుకు గురుదాస్ దాసు గుప్తా పోరాటం

విశాలాంధ్ర-గుంటూరు : కార్మిక హక్కుల కోసం పార్లమెంట్‌లో తమ గళాన్ని విప్పి ప్రభుత్వంపై అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక చట్టాల అమలు కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ గురుదాస్ దాసు గుప్తా అని ఏఐటీయూసీ నగర గౌరవాధ్యక్షులు జి.సురేష్‌బాబు తెలిపారు. గుంటూరు సవిల్ సప్లయిస్ ముఠా ఆధ్వర్యంలో ప్రముఖ పార్లమెంటేరియన్, సీపీఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, ఏఐటీయూసీ జాతీయ మాజీ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ గురుదాస్ దాసు గుప్తా 3వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు మాట్లాడుతూ ప్రజలు, కార్మికుల సమస్యలను పార్లమెంట్‌లో ప్రశ్నించి ఆ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించిన గురుదాస్ దాసు గుప్తా కార్మికుల నుంచి భౌతికంగా దూరమైన ఆయన చూపిన పోరాటాల మార్గంలో నేటి కార్మికవర్గం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోట్ల మరియదాసు, పోతురాజు, ప్రసాదు, శ్రీను, సాంబయ్య, డేవిడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర-తెనాలి : రొమ్ము క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన తప్పని సరియని, ఈ వ్యాధిని ప్రాథమిక దశలో గురిస్తే నివారణ సాధ్యమేనని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ క్యాన్సర్ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ కిషన్ అన్నారు. రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసోత్సవాల్లో భాగంగా ఐఎంఏ తెనాలి శాఖ స్థానిక కొత్తపేటలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఐఎంఏ తెనాలి శాఖ అధ్యక్షులు డాక్టర్ జె.కోటినాగయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ చింతల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ నేడు దేశంలో అత్యధిక మంది స్త్రీలు రొమ్ము క్యాన్సర్ వ్యాధి బారినపడుతున్నారని, ప్రాథమిక దశలో ఈ వ్యాధిని గుర్తించకపోవడంతో ప్రమాద స్థితికి చేరుకుంటారని పేర్కొన్నారు. ఐఎంఎ అధ్యక్షులు కోటి నాగయ్య మాట్లాడుతూ పశ్చిమ దేశాల కంటే భారతదేశంలోనే రొమ్ము క్యాన్సర్ కేసులు అత్యధికంగా నమోదు అవుతున్నాయని అన్నారు. భారతదేశంలో రొమ్ము క్యాన్సర్ కేసులు అత్యధికంగా నమోదు కావడానికి అవగాహన లేని ప్రధాన కారణమని, అందుకే యువతరానికి వ్యాధి పట్ల అవగాహన కలుగజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు బొల్లిముంత అమరేశ్వరరావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ బొల్లిముంత శివరామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుదాసు గుప్తా వర్ధంతి

విశాలాంధ్ర-దాచేపల్లి : కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ గురుదాస్ గుప్తా అని ఏఐటీయూసీ జిల్లా నాయకులు వేముల వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నారాయణపురం సీపీఐ మండల కార్యాలయంలో గురుదాస్ గుప్తా 3 వర్ధంతి సభ జరిగింది. గురుదాస్ గుప్తా చిత్రపటానికి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లంక శాంతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతు గురుదాస్ గుప్త గొప్ప పార్లమెంటేరియన్ అని అన్నారు. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శిగాను సీపీఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగాను పనిచేశారన్నారు. కార్మిక హక్కుల కోసం పార్లమెంటులో ప్రజా సమస్యల మీద పోరాడారన్నారు. అనేక కార్మిక చట్టాలను తీసుకురావడంలో గురుదాస్ గుప్తా ఎంతో కృషి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, స్వామి, షేక్ జాన్ సైదా, గాలిశెట్టి సత్యనారాయణ, బి.కృష్ణారెడ్డి, దానం వెంకటేశ్వర్లు, టి.రామకృష్ణ, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, ఎం.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-శావల్యాపురం : అప్పుల బాధను భరించలేక రైతు ఆత్మహత్య చేసుకొన్న సంఘటన మండలంలోని గుంటుపాలెం పంచాయతీ పరిధిలోని బాస్కర్ నగర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు బాస్కర్ నగర్ గ్రామానికి చెందిన కర్నాటి చిన్న నాగిరెడ్డి(45) అప్పుల ఊబిలో కూరుకుపోయి మనస్థాపంతో పొలానికి వెళ్ళి మందు గుళికలు మింగాడు. పొలం నుంచి ఇంటికి వస్తుండగా దారిలో వాంతులు చేసుకొన్నాడు. మందు గుళికల వాసన రావడంతో స్థానికులు గుర్తించి చిన్న నాగిరెడ్డిని వెంటనే ఆటోలో వినుకొండకు తరలిస్తుండగా మార్గమధ్యంలో చిన్న నాగిరెడ్డి మృతి చెందాడు. వినుకొండ ప్రభుత్వాసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు సంఘటనపై కేసును నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ కరిముల్లా తెలిపారు.

## పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : అద్దేపల్లి గ్రామానికి చెందిన కీ.శే. పసుపులేటి వెంకటరత్నమ్మ - పాండురంగారావుల జ్ఞాపకార్థం కుమారులు పారిశుద్య కార్మికులకు, వృద్దులకు సోమవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాక 76 మందికి దుప్పట్లు పంపిణీ చేసిన దాతలకు కార్మికులు, వృద్దులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి శివరాంప్రసాద్, ఆంజనేయులు, ధర్మ గ్రంథాలయ అధికారి సుభాస్ చంద్రబోస్, విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు, భారతి, ఉమాదేవి, దేవి, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల వారోత్సవాల్లో ఆకట్టుకున్న పోలీస్ బ్యాండ్ షో

విశాలాంధ్ర - బాపట్ల : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా అమరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లాలోని చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన పోలీసు బ్యాండ్ షో అలరించి వీక్షకులను ఆకట్టుకుంది. జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు వైవిధ్య వాయిద్యాలతో దేశభక్తి గేయాలు, పోలీస్ గీతాలను ఆలపిస్తూ ప్రజలను ఆకట్టుకున్న పోలీసు బ్యాండ్ షో ద్వారా తన్మయం చేశారు. దేశ రక్షణ, అంతర్గత పరిరక్షణ, ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ కోసం అరాచక శక్తులను అణచివేసే క్రమంలో విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ విధి నిర్వహణలో పోలీసు వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ గీతాలను ఆలపించారు. పోలీస్ బ్యాండ్ బృందాలు వైవిధ్య వాయిద్యాల ద్వారా చక్కటి లయబద్ధమైన దేశ భక్తి గీతాలు, పోలీస్ గీతాలను ఆలపిస్తూ పోలీసు అమరవీరుల యొక్క త్యాగాలను సేవలను గురించి ప్రజలకు వ్యక్తపరిచారు. విధి నిర్వహణలో అమరులైన సిబ్బంది త్యాగాలను, సేవాతత్పరతను తెలియజేస్తూ అమరులైన పోలీస్ సిబ్బందికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మధరావు మాట్లాడుతూ సమాజ సేవలో ధైర్యసాహసాలు ప్రదర్శించి వారి ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమర వీరుల అత్యున్నత త్యాగనిరతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీ నుండి 31 వ తేదీ వరకు పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు జరుపుకోవడం జరుగుతోందన్నారు. దేశ అంతర్గత భద్రత, రాష్ట్ర భద్రతకు, ప్రజల ధన మాన ప్రాణ రక్షణకై అహర్నిశలు విధులలో పోరాడి, ప్రాణాలు కోల్పోయిన అమర వీరుల త్యాగాలు స్మరించుకుంటూ పోలీసు బ్యాండ్ షో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. చీరాల మొదటి పట్టణ ఎస్.ఐ ఆర్.అహ్మద్ జానీ, పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొనారు.

## మూడు రాజధానులకు మద్దత్తుగా దివ్యాంగులు ర్యాలీ

విశాలాంధ్ర - బాపట్ల : వికేంద్రీకరణతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వైసీపీ దివ్యాంగులు విభాగం రాష్ట్ర అధ్యక్షులు బందెల కిరణ్‌రాజ్ తెలిపారు. బాపట్ల జిల్లా దివ్యాంగులు జేఏసీ, జిల్లా వైసీపీ దివ్యాంగుల విభాగం నాయకులు చల్లా రామయ్య ఆధ్వర్యంలో ఒక రాజధాని వద్దు - మూడు రాజధానులు ముద్దు నినాదంతో రాజధాని వికేంద్రీకరణకు మద్దతుగా బాపట్లలోని స్థానిక చీలు రోడ్డు సెంటర్ నుంచి బాపట్ల ఎమ్మెల్యే కోన నివాసం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎమ్మెల్యే కోన రఘుపతి, దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు బందెల కిరణ్ రాజ్ సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బందెల కిరణ్ రాజ్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలోని ప్రజలందరి అభివృద్ధి కోసం కృషిచేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తూ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. మూడు రాజధానుల విషయంలో కూడా జగనన్న ఆలోచన విధానం వర్ధిల్లాలని కోరుకుంటున్నామన్నారు. మూడు రాజధానులకు మద్దత్తుగా ర్యాలీ ఘనంగా నిర్వహించిన చల్లా రామయ్యను బందెల కిరణ్‌రాజ్ అభినందించారు. చల్లా రామయ్య వైసీపీ దివ్యాంగుల నాయకులతో కలిసి బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి రాష్ట్ర అధ్యక్షులు బందెల కిరణ్ రాజ్ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ దివ్యాంగుల నాయకులు నూర్ బాషా అల్లాబక్షు, గుంజి ఏడుకొండలు, కె.అంకయ్య, నూకతోటి దత్తాత్రేయ, తొల్చూరి బాలకృష, మల్లెల మౌనిక, ఆసోది రామిరెడ్డి, వై.లక్ష్మిరెడ్డి, క్రిస్టియన్ రాజారావు, జాన్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పరిశోధనలు చేయాలి..

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులు ప్రాథమిక పరిశోధనలను విస్తృతం చేయాలని నోబెల్ గ్రహీత సర్ రిచర్డ్ జె.రాబర్ట్స్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, బయోఇన్ఫర్మాటిక్స్, స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్స్ సైన్సెస్ విభాగాల ఆధ్వర్యంలో 'ఫ్రాంటీర్స్ ఇన్ న్యూట్రిషన్, మెడికల్ జీనోమిక్స్ అండ్ డ్రగ్ డిస్కవరీ(ఇన్‌బిక్స్-22)' అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య ఉపన్యాసకులుగా వర్చువల్ విధానంలో హాజరైన నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ సర్ రిచర్డ్ జె.రాబర్ట్స్ మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి నుంచే బేసిక్ రీసెర్చ్‌పై అవగాహన కల్పించడంతో పాటు వారిని ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా మారడానికి వీలు కల్పించే ప్రాథమిక పరిశోధనలను చేపట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. మెడికల్ జీనోమిక్స్ పరిశోధన రంగంలో డ్రగ్ డిస్కవరీ అనేది కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులు పరిశోధన సంస్థలతో అనుసంధానం అవడంతో పాటు పరిశోధనలకు సంబంధించిన ఆర్టికల్స్‌ను చదివినట్లయితే మరింత ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. బెంగళూరులోని ఐఐఎస్‌సీ మాజీ డైరక్టర్, బైరాక్ చైర్మన్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ జి.పద్మనాభన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ కోసం ఒకరికొకరు ప్రోత్సాహాన్ని ఇచ్చిపుచ్చుకోవాలన్నారు. యూఎస్ఏ-కొలంబస్‌లోని ఓహియో స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డీపీఎస్ వర్మ మాట్లాడుతూ విద్యార్థులు వారి ఆలోచనలను, శక్తియుక్తులను సరైన దిశలో వినియోగించాలన్నారు. పరిశోధనల మీద అభిరుచి ఉన్నవారు ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని తెలియజేసారు. అనంతరం దేశ విదేశాల నుంచి వచ్చిన 700 రీసెర్చ్ ఆర్టికల్స్ నుంచి ఎంపిక చేసిన 350 రీసెర్చ్ ఆర్టికల్స్‌కు సంబంధించిన ఇన్‌బిక్స్-22 పరిశోధన పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి దాదాపు 20 దేశాలకు చెందిన ప్రతినిధులు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు ఏళ్ల తరబడి జీతాలు ఇవ్వడం లేదని, రెక్కాడితే డొక్కాడని దళిత వర్గాలకు చెందిన పారిశుద్ధ కార్మికులు జీతాలు లేక ఆకలితో అలమటిస్తున్నారని వారికి వెంటనే జీతాలను, బకాయిలను చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐటీయూసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినుకొండ నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీ పరిశుద్ధ కార్మికులు నరసరావుపేట పట్టణ పరిధిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట స్పందన కార్యక్రమం సందర్భంగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఐ కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను నేను విన్నాను... కన్నాను అంటూ ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినటువంటి పేద ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదని ఎద్దేవా చేశారు. పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వటం లేదని అదేమని అడిగితే.. సర్పంచులు పారిశుద్ధ కార్మికులను తీసివేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ పారిశుద్ధ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే జీతాలు అందజేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, బూదాల శ్రీనివాసరావు, వైదన వెంకట్, పవన్ కుమార్, వెంకటేశ్వర్లు, వందనం పాల్గొన్నారు.

## దేశ సమగ్రత, సమైక్యతకు పటేల్ కృషి: ఎస్టీయూ

విశాలాంధ్ర-పెదనందిపాడు : దేశాభివృద్ధిలో మన కర్తవ్యాన్ని నెరవేర్చడంతో పాటు దేశ సమగ్రత సమైక్యతల పరిరక్షణకు మనమందరం కలిసికట్టుగా కృషి చేయడమే సర్దార్ వల్లభాయ్ పటేల్‌కి ఇచ్చే ఘన నివాళి అని ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు అన్నారు. భారతరత్న, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సోమవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పెదనందిపాడు శాఖా గ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రంథాలయ నిర్వహకురాలు పి.సుభాషిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. మోహనరావు మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర సమరయోధుడిగానే గాక స్వాతంత్ర్య అనంతరం సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయుటకు గట్టి కృషి చేసి సఫలుడైనారన్నారు. జునాఘడ్, హైదరాబాద్ లాంటి సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్ మాట్లా డుతూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలు చేపట్టారన్నారు. భారత తొలి హోం శాఖ మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశ ప్రజలకు అనేక సేవలు అందించారని కొనియాడారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గేరా రామస్వామి, మంజుల, యన్.వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష సమావేశానికి హాజరుకావాలి

విశాలాంధ్ర-తెనాలి : సకాలంలో ధాన్య సేకరణ, పంటలకు మద్దతు ధర, డబ్బులు చెల్లింపులు కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 3న అఖిల పక్ష రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంనకు రైతు సంఘం నాయకులు హాజరు కావాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి కోరారు. సోమవారం రూరల్ గ్రామం జగ్గడిగుటపాలెం, చినరావూరు, పెదరావూరు గ్రామాలలో రైతులు, కౌలు రైతుల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ తేదానీ, అంబానీ వంటి కార్పోరేట్ సంస్థల ధాన్యం ద్వారా కొనుగోలు చేయడం వలన రైతాంగ పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో కొల్లిపర బాబుప్రసాద్, కరేటి వెంకట రమణ, తోట వెంకటేశ్వర్లు, బొంతా సాంబశివరావు, దొడ్డక పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంపుసెట్లకు మీటర్లు బిగిస్తే రైతులకు ఉరితాళ్లు బిగించినట్లే

విశాలాంధ్ర-చిలకలూరిపేట రూరల్ : వ్యవసాయ రంగం పూర్తి సంక్షోభంలో ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నట్టేట ముంచుతున్నాయని ఏపీ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లూరి బాబురావు, వి.రాము అన్నారు. సీపీఐ కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే మిర్చి రూ.70 వేలు, పత్తికి రూ.50 వేలు, అపరాల పంటకు రూ.40 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంపుసెట్లకు మీటర్లు బిగిస్తే రైతులకు ఉరితాళ్ళు బిగించినట్టేనని దీన్ని రైతులు వ్యతిరేకించాలన్నారు. ప్రభుత్వం మీటర్లు బిగించడాన్ని ఆపకపోతే రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్తు అందించి.. రైతుల మెప్పు పొందితే ఆయన తనయుడు జగన్ రైతుల మెడకు ఉరితాళ్లు బిగించి ఉచిత విద్యుత్తుకు మంగళం పాడేందుకు సిద్ధమయ్యారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహిస్తూ రైతులకు ద్రోహం చేస్తున్నాయని విమర్శించారు. రైతులు సంఘటితమై మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, ఈ ఉద్యమాన్ని పల్నాడు జిల్లా నుంచే ప్రారంభిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ, రైతు సంఘ నాయకులు చంద్ర కొండలరావు, నాగుర్, సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, బొంతా భగత్‌సింగ్, నాయుడు శివ తదితరులు పాల్గొన్నారు.

## న్యుమోనియాతో బాధపడుతున్న బ్యాడ్మింటన్ క్రీడాకారుడు

### తమ బిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలని తల్లిదండ్రుల వేడకోలు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : చదువులో రాణిస్తూ క్రీడలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరుస్తూ చెట్టు అంత ఎత్తు ఎదిగిన కొడుకు ఒక్కసారిగా ప్రాణాంతకమైన వ్యాధి బారినపడి మృత్యువుతో పోరాడు తుంటే కన్న తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటూ తమ కుమారుడికి ప్రాణభిక్ష పెట్టండంటూ రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టిస్తోంది. మండలంలోని వెల్లటూరు ఎస్‌టి కాలనీకి చెందిన గుగ్లోత్ సీతారాంనాయక్ వృత్తి రిత్యా మంగళగిరిలో నివాసం ఉంటున్నాడు. చిన్న కుమారుడు సాయి నాయక్ మంగ ళగిరి డాన్‌బాస్కో పాఠశాలలో చదువుచున్నప్పటి నుంచి అండర్ -15, 17 విభాగాలో బ్యాడ్మింటన్‌లో ప్రతిభ కనబరచి పాఠశాలకు పేరు తీసుకువచ్చాడు. క్రీడలలో రాణిస్తూ రాష్ట్రానికి తల్లిదండ్రులకు పేరు తీసుకువస్తున్న సాయి నాయక్‌ను న్యుమోనియా వ్యాధి కోలుకోలేని దెబ్బతీసింది. బిటెక్ పూర్తి చేసిన సాయినాయక్ విజయవాడలో ఉద్యోగాల వేటలో కోచింగ్ తీసుకుంటుండగా ఒక్కసారిగా రెండు నెలల క్రితం సాయినాయక్ కుప్పకూలి పోయాడు. విజయవాడ ప్రభుత్వ వైద్యశాల అక్కడ నుంచి మణిపాల్ వైద్యశాలకు తరలించగా పరీక్షలలో న్యుమోనియా వ్యాధి ఉన్నట్లు వైద్యులు గుర్తించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఏపిరితిత్తులు పూర్తిగా చెడిపోయాయని ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడమే మార్గమని దానికి రూ. 60 నుంచి రూ. 70 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో మానసిక వేదనకు గురవుతున్నారు. అసలే పేదరికం ఆ పై లక్షలతో కూడిన వైద్యం కావడంతో దిక్కుతోచక అటు దాతల సాయం కోసం ఇటు ప్రభుత్వ సహాయం కోసం చేయి చాచి వేడుకుంటున్నారు. ప్రభుత్వం, దాతలు ఆదుకుంటేనే తప్ప తమ కుమారుడు తమకు దక్కే పరిస్థితి లేదని దీనంగా దాతల కోసం ఎదురు చూస్తున్నారు. ఎవరైన దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని చేతులు జోడించి వేడుకుంటున్నారు. స్పందించిన జువ్వలపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త వేములపల్లి రవికిరణ్ రూ. లక్ష నగదును సాయంగా అందించిన సదరు నగదును గ్రామ పెద్దలు మైనేని రత్నప్రసాద్, కాట్రగడ్డ గోపాల్, ధారవత్ కృష్ణనాయక్, కేతావత్ రమేష్‌ల చేతుల మాదుగా సోమవారం వెల్లటూరులోని తల్లిదండ్రులకు అందించారు. ఎంతో భవష్యత్ ఉన్న తమ కుమారుడు ప్రాణాంతకమైన వ్యాధితో బాధపడుతున్నా డని ఇప్పటి వరకు అప్పులు చేసి రూ. 14 లక్షలు ఖర్చు చేశామని ఎవరైన పెద్ద మనసుతో ఆదుకుంటే తమ బిడ్డ ప్రాణాలు కాపాడిన వారవుతారని సాయినాయక్ తల్లిదండ్రులు విన్నవించుకుంటున్నారు. సాయం చేయదలచిన దాతలు 9705339891, 8143995152 నంబరుకు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## విద్యార్థులు, దివ్యాంగులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట రూరల్ : విద్యార్థి దశ నుంచి ఉన్నత ఆశయాలను ఎంచుకొని కష్టపడితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా అన్నారు. ఆదివారం రాత్రి చిలకలూరిపేట మండలం మురికిపుడి గ్రామంలో జానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థు లకు, దివ్యాంగులకు ఆర్థిక సహాయం చేసే కార్యక్రమంలో జాన్ సైదా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రార్థించే పెదవులకన్న సహాయం చేసే చేతులు మిన్న అని తెలిపిన మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకొని జ్ఞానేశ్వర ఫౌండేషన్ స్థాపించారన్నారు. గ్రామంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన ముగ్గురికి ఆర్థికసాయం అందజేశారు. దివ్యంగులైన 65 మందికి ఒక్కొక్కరికి రూ.2 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గొంటు శ్రీనివాస రెడ్డి, జాలది సుబ్బారావు, కంజుల వీరా రెడ్డి, శేష రెడ్డి, మురికిపూడి గ్రామ వైసీపీ నాయ కులు ఆదిబాబు, రవ్వల కొండ, రమేష్, వీరాంజనీయులు, ఇమ్మంషా, కటమ రాజు, రామరాజు, లక్ష్మీనారాయణ, యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వల్లభాయ్ పటేల్ జయంతి

విశాలాంధ్ర - పిట్టలవాని పాలెం : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను సోమవారం పిట్టలవానిపాలెం గ్రంథాలయంలో అధికారి మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బేతాళం సుబ్బరాజు, కోనికి సుబ్రహ్మణ్యం, అక్కల సుబ్బారెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఉక్కు మనిషిగా పేరుపొందిన పటేల్ దేశానికి మొట్టమొదటి హోంమినిస్టర్‌గా పని చేశారని కొనియాడారు.

## విజయకృష్ణమూర్తికి అభినందనలు

విశాలాంధ్ర - కర్లపాలెం : చింతాయపాలెం ప్రాథమిక పాఠశాల (ఎల్.ఎఫ్.ఎల్, ప్రధానోపాధ్యాయులు) సాగిరి విజయ కృష్ణమూర్తి స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేశారు. కర్లపాలెంలో సోమవారం జరిగిన కృష్ణమూర్తి సన్మాన కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు పాల్గొని పూలమాలలు వేసి దృశాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు మండల అధ్యక్షులు పి.పరిశుద్ధరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.సుబ్బారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగరాజు, సీనియర్ నాయకులు టి. వీరాంజనేయులు, ఎ. సంగీతబాబు,ఎస్. ఏసుదాసు, మండల కోశాధికారి బి. సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : ఎన్నికల సమయంలో అగ్రిగోల్డ్ బాధితులకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని సీపీఐ వినుకొండ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్ల సంక్షేమ సంఘం, సీపీఐ వినుకొండ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావుల సంయుక్తంగా తాహశీల్దార్ షేక్ జాన్ సైదులుకి సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేత అటాచ్మెంట్ చేయబడిన వేల కోట్ల కంపెనీ ఆస్తులను విక్రయించైనా బాధితుల సొమ్ము సత్వరం ఇప్పించాలని కోరారు. ఆత్మహత్యలకు, అసహజ మరణాలకు గురైన బాధిత కుటుంబాల వారికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆ కుటుంబ సభ్యులను ఆదుకోవాలని అన్నారు. పిన్నేబోయిన వెంకటేశ్వర్లు, అప్పరాజు పవన్ కుమార్, కొప్పరపు మల్లికార్జునరావు, ఆర్.వందనం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరు

విశాలాంధ్ర-చిలకలూరిపేట రూరల్ : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం చిలకలూరిపేట ప్రాంతీయ శాఖల సమావేశం చిలకలూరిపేట పట్టణంలో ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. సంఘ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు సీహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేనిచో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యోగులు పెండింగ్‌లో ఉన్న డీఏలు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీలో యింకా రావాల్సిన జీవోలు ప్రభుత్వం తాత్సారం చేయడం తగదని అన్నారు. పదోన్నతులు 30 వేలు ఇస్తామని హామీ ఇచ్చి చివరికి 4 వేల మందికి కూడా ఇవ్వలేదని పాఠశాలల విలీనం వల్ల అనేక ప్రాథమిక పాఠశాలలను మూసివేస్తున్నరని అన్నారు. ఏయిడెడ్ ఉపాధ్యాయులకు 62 సంవత్సరాలు జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు కె.కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి యూ.చంద్రజీత్ యాదవ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఏమండీ, జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, చిలకలూరిపేట పట్టణం, మండలం, యడ్లపాడు నాదెండ్ల అధ్యక్ష, కార్యదర్శులు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి షేక్ జమీర బాషా, అజ్మీర్ అలీ ఖాన్, మస్తాన్ వలి, ప్రసన్న కుమార్, సుందరరావు, కోటేశ్వరరావు, చావలి మల్లేశ్వరరావు, రాజేష్, జయప్రకాష్, వెంకటస్వామి, సాగర్ బాబు, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## కర్రి వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ మహోత్సవం

విశాలాంధ్ర-తాడేపల్లి : కీర్తిశేషులు సీనియర్ కామ్రేడ్ కర్రి సీతారామయ్య, కృష్ణవేణిల(లేటు) తనయుడు కామ్రేడ్ కర్రి వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ మహోత్సవం సోమవారం తాడేపల్లిలో ఘనంగా నిర్వహించారు. అంతకుముందు విజయవాడలో ఉద్యోగ విరమణ సభ జరిగింది. అనంతరం ఊరేగింపుగా తాడేపల్లి ఉండవల్లి సెంటర్ చేరుకున్న కామ్రేడ్ కర్రి వెంకటేశ్వరరావు, వెంకటలక్ష్మి దంపతులకు, ఉండవల్లి సెంటర్లో సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీనియర్ నాయకులు మానికొండ దాంగే, మునగాల రామారావు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు.

ఉండవల్లి సెంటర్ నుంచి బోసు బొమ్మ సెంటర్ మీదుగా నెహ్రూ సెంటర్ వరకు ఊరేగింపు సాగింది. నెహ్రూ బొమ్మ సెంటర్‌లో కామ్రేడ్ కర్రి సీతారామయ్య స్తూపానికి సీ అండ్ డబ్ల్యూ బ్రాంచ్ సెక్రటరీ కట్టా సుబ్బారావు, చైర్మన్ కె.శేషు కుమార్ పూలమాలలు వేశారు. అనంతరం గేటు సెంటర్ సీపీఐ కార్యాలయం ముందు ఉన్న కర్రి సీతారామయ్య విగ్రహానికి ఎస్‌సీఆర్ఎంయూ డివిజనల్ సెక్రటరీ జి.ఎస్.శ్రీనివాసరావు గజమాల వేశారు.

డివిజనల్ ప్రెసిడెంట్ కామ్రేడ్ లీలా, అసిస్టెంట్ డివిజనల్ సెక్రటరీ రామ్ గుప్తా, సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీనియర్ నాయకులు మానికొండ దాంగే, మునగాల రామారావు పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేళి వెంకటేశ్వరరావు, కర్రి శ్రీనివాసరావు, కర్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర-రెంటచింతల : పాలువాయి జంక్షన్‌లో సోమవారం సాయంత్రం జరిగిన రహదారి ప్రమాదంలో ఓ మహిళ(55) మృతిచెందింది. పరాశక్తి నుంచి సిమెంటు లోడుతో వస్తున్న లారీ జంక్షన్ మలుపు వద్ద గుర్తుతెలియని మహిళ వెనుక టైరు కింద పడటంతో క్షణాలలో మృతిచెందింది. స్థానికి ఎస్సై సమీర్ భాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. యాచక వృత్తిలో ఉన్నందున వివరాలు తెలియాల్సి ఉందన్నారు.